# పెన్ పవర్
## తెలంగాణ రౌండప్

మంగళవారం | 3 జూన్ 2025 | పేజీలు 8





- దుండిగల్ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణ దారులకే అధిక ప్రాధాన్యత..
- అసలు మున్సిపాలిటీలో విధుల్లో ఉన్నది అధికారులేనా..?ఇంత నిర్లక్ష్యం దేనికి..?
- ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన ఫీజులో, కొంత వెచ్చిస్తే అందరినీ మేనేజ్ చేయొచ్చట..
- వారంక్రితం అక్రమ షెడ్ల పనులు నిలిపివేసి కూల్చివేసిన టౌన్‌ప్లానింగ్.. ఇప్పుడేమైంది..?
- 2021 లోనూ టౌన్‌ప్లానింగ్ టిపిఒ సాయి బాబా ముందుగా చర్యలు, తర్వాత బేరం..?
- ప్రస్తుతం (2025) అదేతీరుతో టౌన్‌ప్లానింగ్ టిపిఎస్ సౌజన్యంతో షెడ్డు నిర్మాణ పనులు.?
- టౌన్‌ప్లానింగ్ అధికారులు మారినా..! "రాంబాబుకు" కలిసొస్తున్న అదృష్టం..
- 2021లోనూ రింగ్‌రోడ్డు వద్ద కూల్చేసిన షెడ్లను, మళ్ళీ నిర్మించినా నేటికీ చర్యల్లేవు..!
- అటు హెచ్ఎండిఏ-ఇటు మున్సిపల్ "దొందూ దొందే"నని నిరూపిస్తున్నారు..
- ఏ పదవులూ లేని నేతలను,అధికారులు ప్రసన్నం చేసుకునేది ఇందుకేనేమో..!
- దుండిగల్ మున్సిపల్ అధికారుల తీరు మారదు.. అక్రమ కట్టడాల జోరు ఆగదు..

# అక్రమ షెడ్ల "రాంబాబు" కు..! "అనుమతులు" అవసరం లేదట..!!

## అధికారుల 'అండ'..! ప్రజాప్రతినిధుల 'దీవెన' ఉంటే చాలట..!

- అధికారుల సౌజన్యంతో అక్రమ షెడ్లు..! ప్రజా ప్రతినిధులతో ప్రారంభోత్సవాలు..!
- నాడు బీఆర్ఎస్ నేతల హవా కొనసాగితే.! నేడు కాంగ్రెస్ నేతల గాలి వీస్తోందా..?
- గతంలో రింగ్‌రోడ్డు సమీపంలో "రాంబాబు" భారీ అక్రమ షెడ్లకు "నో పర్మిషన్"..
- నేడు అపర్ణ కన్‌స్ట్రక్షన్ పక్కనే పర్మిషన్ లేకుండానే అక్రమ షెడ్లు ప్రారంభం..!
- "అధికారులు-ప్రజాప్రతినిధులు" ప్రజలకు ఏం మెస్సేజ్ ఇస్తున్నారు..?

దుండిగల్ మున్సిపాలిటీ ఏర్పాటు ఉద్దేశం పరిపాలనా సౌలభ్యం కోసమే అయినా..! అధికారులు భిన్నంగా వ్యవహరిస్తున్నారు.. మరోవైపు అక్రమ కట్టడాల విషయంలో వారి సంకల్పం మాత్రం ఒక్కటేనని స్పష్టమవుతుంది..! అక్రమ నిర్మాణాల జోలికి వెల్లకూడదనే దృఢ నిశ్చయంతో విధులు నిర్వర్తిస్తున్నారు.. ఈ వ్యవహారంలో లోకల్‌బాడీ అదనపు కలెక్టర్‌కి తెలిసే జరుగుతున్నాయా..? అనే ఆరోపణలు లేకపోలేదు..! మరో అహంకార పూరిత విషయం ఏమిటంటే..! జవాబుదారీగా ఉండాల్సిన, టౌన్‌ప్లానింగ్ అధికారి సంజున వివరణ కోసం ఫోన్‌లు చేసినా స్పందించరు.. సమాధానం చెప్పలేకనో..?లేక ప్రభుత్వ పెద్దల పలుకుబడి ఉందనే ధీమానా..? తెలియదు కానీ, ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్‌ల దృష్టికి తీసుకెళ్ళినా, "యధా రాజా తథా ప్రజా" అన్న చందంగా ప్రయోజనం శూన్యం..! మేడమ్ గారికి అదనంగా మరోరెండు చోట్ల ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించారు.. ఇంకేముంది సాకులకు మరింత అవకాశం కల్పించారు.. ఇదిలా ఉండగా, ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రజాస్వామ్య ప్రభుత్వాలు అయినందున..! ఎవరి ఇష్టం వారిదే..! ప్రభుత్వ ఖజానాకు అధికారులే అడ్డు పడుతున్నట్లు ఈ అక్రమ కట్టడాలతో తేటతెల్లం చేస్తోంది.. మరోవైపు ప్రమాదాలు సంభవిస్తే తప్పించుకోలేని విధంగా..! ప్రజలకు హానీ తలపెట్టే అక్రమ ప్రమాదకర నిర్మాణాలకే అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వడం గమనార్హం.. మున్సిపల్ పరిధిలో ఏ నిర్మాణాన్ని చూసినా, అధికారుల అవినీతికి అద్దం పడుతుంది.. మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూన్ 2:

-2లో


షెడ్లకు వేసిన పుట్టింగ్‌లు, బేస్మంట్‌లను వారం క్రితం మున్సిపల్ కూల్చివేత..


కూల్చివేతల అనంతరం శరవేగంగా అక్రమ షెడ్ల పనులు..

# మేడ్చల్ జిల్లాలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు..

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి..

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో పండుగ వాతావరణం..
- పోలీస్ గౌరవవందనం స్వీకరించిన ముఖ్య అతిథి ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి..
- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో ముఖ్య అతిథి ప్రభుత్వ పథకాల ప్రస్తావన..
- వేడుకల్లో జిల్లా కలెక్టర్ గౌతమ్, అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి పాల్గొన్నారు..
- భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సులతో రైతుల సమస్యలు పరిష్కారం..
- ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు ప్రస్తావన..

-3 లో




# ప్రభుత్వాన్ని రేవంత్ నడిపిస్తున్నారా? లేదా మంత్రులు నడిపిస్తున్నారా?



-4 లో

- తెలంగాణలో కాంగ్రెస్ పథకాలను ప్రజలు నమ్మడం లేదన్న కొత్త ప్రభాకర్ రెడ్డి
- రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శ
- రాజీవ్ యువ వికాస్ పథకం యువతను మోసగించే డ్రామా అని ఆరోపణ

# అక్రమ షెడ్ల "రాంబాబు"కు..! "అనుమతులు" అవసరం లేదట..!!

2021లో రింగ్‌రోడ్డు పక్కన అనుమతుల్లేని అక్రమ షెడ్లపై మున్సిపల్ అధికారుల చర్యలు.. ఫైల్‌ఫోటో..







గండిమైసమ్మ చౌరస్తా సమీపంలో వారం క్రితం, మున్సిపల్ అధికారుల చర్యలు.. తాజా చిత్రం..
















ఈ మధ్యనే హైదరాబాద్ "పాతబస్తీలో" సంభవించిన అగ్నిప్రమాద ఘటనలో 17 మృతిచెందారు..! గతంలో సికింద్రాబాద్ ఘటన తెలిసిందే..! అయినప్పటికీ అధికారుల్లో ఎలాంటి చలనం లేదు.. అలాంటి ప్రమాద ఘటనలో అధికారుల కుటుంబ సభ్యులు ఉంటే..? ఇదేవిధంగా వ్యవహరిస్తారా..? అనుమతులకు, నిర్మాణాలకు అస్సలు సంబంధమే ఉండదు.. 99 శాతం షెడ్లకు అనుమతులు లేకపోయినా, అటు హెచ్ఎండిఏ..! ఇటు మున్సిపల్ అధికారులు పట్టించుకోరు.. టిజి-బిపాస్ చట్టంలో ఉన్న ఆ ఒక్క లొసుగుతో, రెట్టింపు ఇంటి పన్నుకే ప్రాధాన్యత ఇస్తున్నారు.. "వెనుక నుండి ఏనుగులు పోయినా పర్వాలేదు.. ముందు నుండి ఒక్క ఈగకూడా పోకూడదనే నానుడికి అద్దం పడుతూ.. లక్షల్లో ప్రభుత్వ ఖజానాకు గండికొట్టినా పర్వాలేదని..! టిజి-బిపాస్ చట్టంలోని లొసుగులతో, వేలల్లో వచ్చే రెట్టింపు ఆస్తిపన్నుకే ప్రాధాన్యత ఇస్తున్నారు.. స్వామి కార్యంతో పాటు,స్వ కార్యం సిద్దిస్తుంటే ఎందుకు కాదను కుంటారు.. ఎంతైనా "డబ్బెవరికి చేదు" చెప్పండి..!

**మొదటి పేజి తరువాయి**

లిమేడ్చల్ జిల్లా లోకల్‌బాడీ అదనపు కలెక్టర్ నిర్లక్ష్యం.. దుండిగల్ మున్సిపాలిటీలో విచ్చలవిడిగా అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయి.. అనుమతులు తీసుకున్నా అక్రమమే.. తీసుకోక పోయినా అక్రమమే.. నిబంధనలు పాటించాల్సిన అవసరమే లేదు.. కన్జర్వేషన్ జోన్‌లో కార్పోరేట్ పాఠశాలలు నిర్మిస్తుంటే "హెచ్ఎండిఏ-మున్సిపల్" అధికారులు చోద్యం చూడటం.. స్థానిక మున్సిపల్ అధికారుల సహకరం తీరును, లోకల్‌బాడీ దృష్టికి తీసుకెళ్ళినా సైలెంట్‌గా ఉండటం, పలు విమర్శలకు తావిస్తోంది.. రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్‌లో కమర్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తూ..! ఎలాంటి పర్మిషన్ లేకపోయినా..! నారాయణ పాఠశాల ఏసి క్యాంపస్‌కి, విద్యాశాఖకు సంబంధం లేదని మేడ్చల్ జిల్లా డిఈఓ చెప్పడం విడ్డూరం.. కన్జర్వేషన్ జోన్‌లో అనుమతులపై ప్రశ్నిస్తే, పర్మిషన్ అవసరం లేదట, లీజ్ అగ్రిమెంట్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ సరిపోతుందని చెబుతున్నారు.. తెలంగాణ ఏర్పాటుతో ప్రజల ఆస్తులకు ఎసరు పెడతారని, ప్రజలను ప్రమాదంలో పెడతారని ఎప్పుడైనా ఊహించారా..? మున్సిపల్, హెచ్ఎండిఏ, బహిరంగంగానే అక్రమ కట్టడాలను పోత్సహించి.. తప్పుడు ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ జారీ చేస్తున్నారు.. ఎవరి స్థాయిలో వాళ్ళు దోచుకోవడమే పరిపాటిగా మారింది.. ముడుపులు ముట్టాయా , రూల్స్ కూడా అవసరం లేదు.. ఇందులో నేతలకు ప్రత్యేక ప్రాధాన్యత..

నిబంధనలు పాటించని టిజి-బిపాస్ చట్టాలు దేనికి..? మున్సిపల్ చట్టాన్ని అమలు చేయలేని అధికారులు ఎందుకు..? ప్రజల సొమ్ముతో అధికారులకు వేతనాలు..! ప్రజల ఓట్లతో గెలిచిన నాయకులు..! సమిష్టిగా ప్రజల ఆస్తులకే శఠగోపం పెట్టడమే ప్రజాస్వామ్యా..? దుండిగల్ మున్సిపల్ ఏర్పాటు నుండి విధుల్లో ఉన్న కమిషనర్‌లు, టిపిఎస్‌లు ఏం మెస్సేజ్ ఇస్తున్నారు.. అక్రమ నిర్మాణాలు కట్టుకోండి.. అవసరమైన మేర ఇచ్చుకోండి.. నినాదంతో విధులు నిర్వర్తిస్తున్నారా..? ఇంత జరుగుతున్నా మేడ్చల్ జిల్లా లోకల్‌బాడీ అదనపు కలెక్టర్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం గమనార్హం..



2021లో మున్సిపల్ చర్యల అనంతరం రాంబాబు అక్రమ షెడ్లు ఇలా పూర్తిచేశారు.. ఫైల్‌ఫోటో..




అక్రమ షెడ్లకు అట్టహాసంగా స్థానిక ఎమ్మెల్యే ప్రారంభోత్సవం.. ఫైల్‌ఫోటో..

## అక్రమషెడ్ల "రాంబాబుకు" ఎల్లప్పుడూ మున్సిపల్ సహకారం..

దుండిగల్ మున్సిపల్ గండిమైసమ్మ చౌరస్తా సమీపంలో, నర్సాపూర్ హైవే పక్కనే సుమారు రెండు ఎకరాల స్థలంలో..! ఎలాంటి పర్మిషన్ తీసుకోకుండా అక్రమ షెడ్లకు పుట్టింగ్‌లు, బేస్మంట్, ప్రహరీగోడలు నిర్మిస్తుండగా..! వారం రోజుల క్రితం దుండిగల్ మున్సిపల్ అధికారులు కూల్చివేశారు.. ఇంతవరకు బాగానే ఉంది..! రెండు రోజుల వ్యవధిలో మళ్ళీ షెడ్ల నిర్మాణాలకు పనులు యధేచ్ఛగా చేస్తున్నారని, మున్సిపల్ కమిషనర్‌కి, టౌన్‌ప్లానింగ్ అధికారి దృష్టికి తీసుకెళ్ళినా చర్యల్లేవు.. ఈ వ్యవహారంలో ఓ బీఆర్ఎస్ మాజి కౌన్సిలర్ సిఫార్సులతో పాటు, మరికొందరి పలుకుబడితో కమిషనర్, టిపిఎస్‌కి రాంబాబు ఫోన్‌లు చేయించినట్లు అనధికారిక సమాచారం..

## 2021 లోనూ రాంబాబు అక్రమ షెడ్లకు ఇదే తీరు సహకారం..

అక్రమ షెడ్లే లక్ష్యంగా నిర్మిస్తున్న రాంబాబు అనుమతులకు అవకాశం ఇవ్వడు.. అధికారులను మేనేజ్ చేయడం ఆతర్వాత ప్రజాప్రతినిధులతో ప్రారంభోత్సవాలు.. 2021 లోనూ షెడ్ల పనులు ప్రారంభించగానే.. దుండిగల్ మున్సిపల్ అప్పటి టౌన్‌ప్లానింగ్ అధికారి సాయిబాబా సిబ్బందితో వెళ్ళారు.. మొన్నటి లెక్కనే కూల్చేశారు.. ఆతర్వాత అధికారులకు ముడుపులే ముట్టాయో..? లేక ఇప్పటి మాజీ కౌన్సిలర్ అప్పటి ప్రజాప్రతినిధి సిఫార్సులే చేశాడో కానీ..! పత్రికల్లో వార్తలు వచ్చినా పట్టించుకోకుండా మున్సిపల్ అధికారులు సహకరించారు.. ఇక్కడ ధౌర్భాగ్యం ఏమిటంటే..! ఎకరం స్థలంలో అక్రమ షెడ్లను ప్రజాప్రతినిధులతో అట్టహాసంగా ప్రారంభించారు.. అప్పుడు ఇప్పుడు ఎప్పుడైనా రాంబాబు ద్వారా అధికారులు లబ్దిపొందుతూ సహకరించడం పరిపాటిగా మారింది.. దుండిగల్ మున్సిపాలిటీలో అక్రమ షెడ్లకు, నిర్మాణాలకు, అనుమతులు లేకుండా, రాబోయే రోజుల్లో "చట్టబద్ధత" కల్పించినా ఆశ్చర్యంలేదు..



ముఖ్య అతిథి మహేందర్ రెడ్డిని ఆహ్వానిస్తున్న మేడ్చల్ జిల్లా కలెక్టర్.. పక్కనే డిసిపి కోటిరెడ్డి..



జాతీయ జెండా పతాక ఆవిష్కరణ గావించిన ముఖ్య అతిథి పట్నం మహేందర్ రెడ్డి..



## ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు సన్మానం..

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతమ్‌తో కలిసి తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన నలుగుర కుటుంబ సభ్యులను శాలువా, పండ్ల బోకేతో సన్మానించారు. అలాగే మైనార్టీ శాఖ నుండి 5 మంది లబ్దిదారులకు కుట్టుమిషన్‌లను, ప్రభుత్వ చీఫ్ విప్ పంపిణీ చేశారు. అనంతరం వ్యవసాయ పంటలలో అధిక దిగుబడులు సాధించేందుకు శాస్త్రవేతలు ఎంపిక చేసిన నాణ్యమైన విత్తనాలను 5 మంది రైతులకు చీఫ్ విప్ చేతుల మీదుగా అందజేశారు.. మేడ్చల్ జిల్లా నుంచి కేంద్ర, రాష్ట్రస్థాయిలో ఎంపికై ఉత్తమ ప్రతిభను కనబర్చి బంగారు, వెండి పతకాలు సాధించిన 17 మంది క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందించారు.. 2024-2025 సంవత్సరంలో 10 వ తరగతిలో రాష్ట్రస్థాయిలో అత్యదిక మార్కులు సాధించి, జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టిన ముగ్గురు విద్యార్థులకు ప్రశంసా పత్రాలను జిల్లా కలెక్టర్‌తో కలిసి చీఫ్ విప్ అందజేశారు.. భవిష్యత్తులో వారు అనుకున్న లక్ష్యాలను సాధించాలని చీఫ్ విప్ ఆకాంక్షించారు..

# మేడ్చల్ జిల్లాలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి..

సోమవారం అంతకుముందే కీసర చౌరస్తాలోని తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నము వద్ద పూలమాలలు వేసిన చీఫ్ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, కలెక్టర్ గౌతమ్ పోట్రు, డిసిపి కోటిరెడ్డి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డిలు అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా కళాకారులు ఆలపించిన తెలంగాణ పాటలు ఆహుతులను ఎంతగానో అలరించాయి.. ఈ వేడుకల్లో డిఆర్ఓ హరిప్రియ, కీసర ఆర్‌డీఓ ఉపేందర్ రెడ్డి, ఇంచార్జ్ మైనార్టీ అధికారి జి.కాంతమ్మ, కలెక్టరేట్ ఎఓ ఎల్.రామోహన్, వ్యవసాయ శాఖ ఎడిఎ చంద్రకళ, డిఇఓ విజయకుమారి, యువజన సర్వీసుల శాఖ అధికారి గోపాల్, సివిల్ సప్లై శాఖ డియం. సుగుణబాయి, డియస్ఓ శ్రీనివాసరెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అమరవీరుల స్తూపం వద్ద నివాళులు..





బంగారు, వెండి పతకాలు సాధించిన క్రీడాకారులకు ప్రశంసా పత్రాలు అందజేత..

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో పండుగ వాతావరణం..
- పోలీస్ గౌరవవందనం స్వీకరించిన ముఖ్య అతిథి ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి..
- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో ముఖ్య అతిథి ప్రభుత్వ పథకాల ప్రస్తావన..
- వేడుకల్లో జిల్లా కలెక్టర్ గౌతమ్, అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి పాల్గొన్నారు..
- భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సులతో రైతుల సమస్యలు పరిష్కారం..
- ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు ప్రస్తావన..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూన్ 2:** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ జిల్లా అధికారుల సమీకృత సముదాయాల ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం, జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు, డిసిపి కోటిరెడ్డి, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి లతో కలిసి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పోలీసు గౌవర వందనాన్ని స్వీకరించారు.. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను, వాటి పురోగతిని వివరించారు మేడ్చల్ జిల్లాలో అర్హులైన నిరుపేదలకు ఒక్కో నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లును మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు.. తద్వారా గూడులేని నిరు పేదలకు నీడకల్పించి వారి భవిష్యత్తుకు భరోసాకల్పిస్తున్నట్లు ఆయన ప్రస్తావించారు.. రైతుల భూ సమస్యలను పరిష్కరించి, వారికి నమ్మకం కల్పించాలనే ధృడ సంకల్పంతో ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసురావటం జరిగిందని, రైతులకు భూ భారతి చట్టంపై అవగహన కల్పించడానికి (3వ తేది) నేటి నుండి 20 వ తేది వరకు జిల్లాలో అన్ని గ్రామాల్లో భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు..

## నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి..

రాజీవ్ యువ వికాస పథకం ద్వారా నిరుద్యోగ యువతకు, స్వయం ఉపాధి కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని అన్నారు.. ఎంపికైన లబ్దిదారులకు అర్హత మేరకు రూణాలు అందించి, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి, వారి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రవేశ పెట్టిందన్నారు.. రైతు భరోసా పథకం కింద సంవత్సరానికి ఎకరాకు రూ.12 వేల చొప్పున ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు.. రైతు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమచేస్తున్నామని తెలిపారు.





కళాకారులు ఆలపిస్తున్న గీతాలు..



తెలంగాణ సాధనలో అమరులైన వారి కుటుంబ సభ్యులు..

# బౌరంపేట్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు..

## జెండా ఆవిష్కరించిన మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి..



**దుండిగల్, పెన్ పవర్, జూన్ 2:** దుండిగల్ మున్సిపల్ పరిధి బౌరంపేట్ బీజేపీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమంలో బౌరంపేట మాజీ సర్పంచ్ జిల్లా ఉపాధ్యక్షురాలు కొమ్ము మంగమ్మ, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు నల్ల రామచంద్రరెడ్డి, సీనియర్ నాయకులు, డి ప్రభాకర్ రెడ్డి,ఆర్ నర్సింహాచారి, డి.సీతారాంరెడ్డి, ఎం.జంగారెడ్డి, పి.మాధవరెడ్డి, ఆకుల సత్యనారాయణ, వై శ్రీనివాస్ రెడ్డి,రాజు, నాని తదితరులు పాల్గొని తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు నివాళులు అర్పించారు..

# తెలంగాణ కౌరవుల చేతిలో ఉంది.. మూడేళ్లు ఓపికపడితే మన రాజ్యం వస్తుంది: మల్లారెడ్డి

- రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మాజీ మంత్రి మల్లారెడ్డి తీవ్ర ఆరోపణలు
- తెలంగాణ ప్రస్తుతం కౌరవుల చేతిలో ఉందని వ్యాఖ్య
- కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాలు విఫలమయ్యాయని విమర్శ
- ఆరు హామీలు నెరవేర్చలేదని, రియల్ ఎస్టేట్ పడిపోయిందని ఆరోపణ
- ఉద్యోగాల కల్పన, జాబ్ క్యాలెండర్‌పై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మల్లారెడ్డి
- త్వరలోనే కేసీఆర్ ప్రభుత్వం మళ్లీ వస్తుందని ధీమా వ్యక్తం చేసిన వైనం



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మూడేళ్లు ఓపిక పడితే మన రాజ్యం వస్తుందని ఆయన అన్నారు.

సోమవారం జరిగిన తెలంగాణ ఆవిర్భావ వేడుకలో మల్లారెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్రం కౌరవుల చేతిలో ఉందని, కాంగ్రెస్ నాయకులకు పాలన చేతకావడం లేదని విమర్శించారు. ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, ప్రజలు నిరాశలో ఉన్నారని ఆయన ఆరోపించారు. "కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తెలంగాణలో వ్యాపార కార్యకలాపాలు మందగించాయి. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ రంగం కుదేలైంది" అని మల్లారెడ్డి పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు హామీల్లో ఒక్కటీ కూడా నెరవేర్చలేదని ఆయన విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరుతో ఉన్న బస్సులను కూడా సరిగా నడపలేకపోతున్నారని అన్నారు. రైతులకు రుణమాఫీ హామీ నీటిమీద రాతగానే మిగిలిపోయిందని ఎద్దేవా చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి, ఇంతవరకు జాబ్ క్యాలెండర్

విడుదల చేయలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. "కొలువులు ఎక్కడ ఇచ్చారు? యువతకు ఏం సమాధానం చెబుతారు?" అని నిలదీశారు.

ప్రభుత్వం కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు చెల్లించడం లేదని, దీనివల్ల అభివృద్ధి పనులు కుంటుపడ్డాయని మల్లారెడ్డి ఆరోపించారు. రియల్ ఎస్టేట్ రంగం దెబ్బతినడంతో దానిపై ఆధారపడి జీవించే కార్పెంటర్లు, ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, మేస్త్రీలు వంటి అనేక మంది ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు, సామాన్యులు విద్యుత్ కోతలతో ఇబ్బందులు పడుతున్నారని, ఏ వర్గం కూడా కాంగ్రెస్ పాలనలో సంతోషంగా లేదని ఆయన అన్నారు.

"ఈ ప్రభుత్వ వైఫల్యాల వల్ల అన్ని రంగాలు పడకేశాయి. ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. మళ్లీ కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుంది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సాగనంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు" అని మల్లారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మూడేళ్లు ఓపిక పడితే మళ్లీ కేసీఆర్ వస్తారని అన్నారు. కాంగ్రెస్ వాళ్లు వారి గొయ్యి వారే తవ్వుకుంటున్నారని అన్నారు.

## ప్రభుత్వాన్ని రేవంత్ నడిపిస్తున్నారా? లేదా మంత్రులు నడిపిస్తున్నారా?

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజల్లో విశ్వాసం కొరవడిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు పూర్తిగా విఫలమయ్యాయని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభాకర్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి యువతకు దగ్గరయ్యేందుకు 'రాజీవ్ యువ వికాస్' పేరుతో ఒక నాటకానికి తెరలేపారని ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. ఈ పథకం వాయిదా పడటమే ప్రభుత్వ అసమర్థ పనితీరుకు నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు. అసలు ఈ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి నడిపిస్తున్నారా లేక మంత్రులు, ఎమ్మెల్యేలు నడిపిస్తున్నారా అనేది అర్థం కాని గందరగోళ పరిస్థితి నెలకొందని విమర్శించారు. రాజీవ్ యువ వికాస్ పథకంలో రిజిస్ట్రేషన్ల కోసం యువత నుంచి రూ.2,000 వసూలు చేసి వారిని నష్టపరుస్తున్నారని ప్రభాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులకే ప్రాధాన్యత ఇస్తున్నారని కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆరోపించారు. అంతేకాకుండా, ఇందిరమ్మ ఇళ్లు పరిమాణంలో చాలా చిన్నవిగా ఉండటంతో లబ్ధిదారులు వాటిని స్వీకరించడానికి నిరాకరిస్తున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ నాయకులు వివిధ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలకు నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే బీఆర్ఎస్ నాయకులతో రాజకీయంగా పోరాడాలని, అంతేకానీ అమాయక ప్రజలను మోసగించవద్దని హితవు పలికారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పరిపాలన చేయడం తెలియకపోతే, తాము దిశానిర్దేశం చేయడానికి సిద్ధంగా ఉన్నామని కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. అది కూడా సాధ్యం కాకపోతే, ముఖ్యమంత్రిని మార్చాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, వారి విధానాలు ప్రజా వ్యతిరేకంగా ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.

## మరోసారి వివాదంలోకి ఓ సిఐ వ్యవహారం

**హైదరాబాద్ పెన్ పవర్:** జిల్లాలో ఒక సిఐ వ్యవహారం వివాదస్పదమయింది. ఈనెల 22వ తేదీన పానగల్ సమీపంలో శిల్ప అనే మహిళకు యాక్సిడెంట్ అయింది. బాధితురాలు హైదరాబాద్ లో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందింది, మృతురాలు శిల్పా కొంతకాలంగా భర్తకు దూరంగా ఉంటున్నట్లు సమాచారం. కొద్దిరోజుల కిందట, అప్పటి ఓ నల్లగొండ పట్టణంలోని ఓ సిఐ కి సాన్నిహిత్యంగా ఉందని ప్రచారం. సదరు సీఐ అండ చూసుకుని భర్తపై సీఎస్ లో పిర్యాదుచేసింది. శిల్ప భర్తకు చుక్కలు చూపించి.. బెదిరించినట్లు సదరు సిఐ పై ఆరోపణలు వచ్చాయి. గతంలోనే.. ఉన్నతాధికారుల ఆదేశాలతో సిఐ పై బదిలీ వేటు పడింది. ఈ నేపథ్యంలో తన కూతురిది ప్రమాదం కాదు.. హత్య అంటూ ఎస్పీ%ూ% ఆఫీస్ ముందు మృతురాలీ పేరెంట్స్ అందోళనకు దిగారు.

## 4 వేల అడుగుల ఎత్తులో ఇండిగో విమానాన్ని ఢీకొన్న రాబందు.. రాంచీలో ఎమర్జెన్సీ ల్యాండింగ్..



**హైదరాబాద్ పెన్ పవర్:**సాంకేతిక లోపం కారణంగా, వాతావరణం అనుకూలించని కారణంగా అప్పుడప్పుడు విమానాలు ఎమర్జెన్సీ ల్యాండింగ్ అవ్వడం గురించి వింటూ ఉంటాం.. కానీ, పక్షి ఢీకొని విమానాలు ఎనర్జెన్సీ ల్యాండింగ్ అవ్వడం అరుదుగా జరుగుతూ ఉంటుంది.. సోమవారం ( జూన్ 2 ) ఇలాంటి ఘటన చోటు చేసుకుంది.. 4 వేల అడుగుల ఎత్తులో వెళ్తున్న ఇండిగో విమానాన్ని రాబందు ఢీకొనడంతో రాంచీలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయ్యింది. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి..రాంచీ సమీపంలో ఇండిగో విమానాన్ని రాబందు ఢీకొట్టిందని తెలిపారు అధికారులు. ప్రమాదం జరిగిన సమయంలో విమానం దాదాపు 10 నుండి 12 నాటికల్ మైళ్ల దూరంలో 3 నుండి 4 వేల అడుగుల ఎత్తులో ఉన్నట్లు తెలిపారు అధికారులు. ఇండిగో విమానం పాట్నా నుండి రాంచీకి వస్తుండగా, పైలట్ ఇక్కడ అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సి వచ్చిందని తెలిపారు రాంచీలోని బిర్సా ముండా విమానాశ్రయం డైరెక్టర్ ఆర్ఆర్ మౌర్య. ప్రమాదం జరిగిన సమయంలో విమానంలో 175 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. పైలట్ అప్రమత్తంగా వ్యవహరించి సేఫ్ గా ల్యాండ్ చేయటంతో ప్రాణనష్టం తప్పిందని.. ప్రయాణీకులందరూ క్షేమంగా ఉన్నారని తెలిపారు అధికారులు.రాబందు ఢీకొనడంతో విమానం దెబ్బతిన్నట్లు అధికారులు తెలిపారు. విమానం ముందు భాగంలో రాబందు ఢీకొట్టడంతో పగుళ్లు ఏర్పడ్డాయని... ఇంజనీర్లు నష్టాన్ని అంచనా వేస్తున్నారని తెలిపారు అధికారులు. ఇవాళ మధ్యాహ్నం 1.14 గంటలకు ప్రమాదం జరిగినట్లు సమాచారం.

## బెంగళూరు: ఆటో డ్రైవర్‌ను చెప్పుతో కొట్టింది.. కట్ చేస్తే చివరికి జరిగింది ఇది..!



**హైదరాబాద్ పెన్ పవర్:**బెంగళూరులో ఒక ఆటో డ్రైవర్?కు భార్యాభర్తలు కాళ్లు మొక్కి క్షమాపణ చెప్పిన వీడియో నెట్టింట వైరల్ అయింది. అయితే ఈ క్షమాపణ వెనుక చాలానే జరిగింది. ఆదివారం సాయంత్రం 3 గంటల సమయంలో బెంగళూరులోని బెల్లందుర్?లో ఉన్న సెంట్రల్ మాల్ దగ్గర రోడ్డుపై పెద్ద గొడవే జరిగింది. ఏమైందంటే.. పంఖురి మిశ్రా (28) అనే వివాహిత, ఆమె భర్త ఆదివారం సాయంత్రం 3 గంటల సమయంలో స్కూటీపై వెళుతున్నారు.స్కూటీ పక్కనే ఒక ఆటో వెళుతుండగా.. ఆటో టైర్ తన కాలిపై నుంచి వెళ్లిందని మిశ్రా అనే మహిళ ఆటో డ్రైవర్?తో గొడవ పెట్టుకుంది. వాస్తవానికి.. ఆటో వీళ్ల పక్క నుంచి వెళ్లిందే తప్ప ఆమె కాలికి ఎలాంటి గాయం కాలేదు. అయినప్పటికీ ఆటో డ్రైవర్ లోకేష్?తో ఆ మహిళ, ఆమె భర్త వాగ్వాదానికి దిగారు. సదరు మహిళ పంఖురి మిశ్రా నడిరోడ్డుపై పెద్ద సీనే చేసింది. ఆటో డ్రైవర్ తనతో తప్పుగా ప్రవర్తించాడని ఆరోపించింది. ఈ దృశ్యాలను ఆమె భర్త వీడియో తీశాడు.

# బంగ్లాదేశ్ యూనివర్సిటీల్లోని భారత విద్యార్థులే టార్గెట్: కొత్త వ్యూహానికి తెరలేపిన ఉగ్రవాద సంస్థలు



**హైదరాబాద్ పెన్ పవర్:**ఢాకా: కరుడుగట్టిన ఉగ్రవాద సంస్థలు లష్కరే తోయిబా, జైషే మహ్మద్ రూట్ మార్చాయి. భారత యువకులను ఉగ్రవాదం వైపు మల్లించడానికి కొత్త వ్యూహానికి తెరలేపాయి. ఇందుకు భారత పొరుగు దేశం బంగ్లాదేశ్?ను పావుగా వాడుకుంటున్నాయి. బంగ్లాదేశ్ విశ్వవిద్యాలయాలలో చదువుతున్న భారత ముస్లిం యువకులను టార్గెట్ చేసుకుని.. వారిని ఉగ్రవాదులుగా మార్చేందుకు ప్లాన్ చేస్తున్నాయి. ఇందు కోసం బంగ్లాదేశ్ కేంద్రంగా పనిచేస్తున్న లష్కరే తోయిబా, జైషే కార్యకర్తలు రాడికల్ సంస్థలతో సంబంధాలు ఏర్పాకుంటున్నారని నిఘా వర్గాలు గుర్తించాయి. తోయిబా, జైషే కార్యకర్తలకు విశ్వవిద్యాలయ ప్రాంగణాల్లోకి చట్టబద్ధమైన ప్రవేశం పొందేందుకు అవకాశం కల్పిస్తున్నాయి. వర్శిటీల్లోకి ఎంట్రీ ఇస్తోన్న వారు.. అక్కడ భారత విద్యార్థుల బ్రెయిన్ వాష్? చేస్తోన్నట్లు ఇంటలిజెన్స్ వర్గాలు పసిగట్టాయి. పహల్గామ్ దాడికి కౌంటర్?గా పాకిస్తాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాద గ్రూపులు ఎల్ఇటి, జెఎంలతో సంబంధం ఉన్న ఉగ్రవాద స్థావరాలపై దాడి చేయడానికి భారతదేశం ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన కొద్ది రోజుల తర్వాత ఈ యాక్టివిటీస్ మొదలైనట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి.

ఈ గ్రూపులు విశ్వవిద్యాలయ ప్రాంగణాలకు సమీపంలో మదర్సాలను నిర్వహిస్తు.. హాస్టళ్లు, ఇస్లామిక్ స్టడీ సర్కిల్, క్యాంపస్?లోని భారత విద్యార్థులను టార్గెట్ చేసుకుని వారిని టెర్రరిజం వైపు మళ్లించేలా ప్లాన్ చేస్తున్నారు. ముఖ్యంగా ఆర్థిక పరిస్థితి బాగాలేని విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని వారికి డబ్బు ఆశ చూపి వారి మెదళ్లలోకి ఉగ్రవాదాన్ని జొప్పిస్తున్నాయని ఇంటలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. సానూభూతిపరులుగా మారిన విద్యార్థులను బంగ్లా నుంచి నేపాల్, మయన్మార్ మీదుగా పాకిస్థాన్ తరలించి అక్కడ ఉగ్రవాద శిక్షణ ఇస్తున్నట్లు కనిపెట్టారు.జిహాదీ కార్యకలాపాలను సమర్థించుకోవడానికి %జూూూ%, బాబ్రీ మసీద్ కూల్చివేత వంటి ఘటనలను చూపించి.. భారతదేశం ముస్లింలను అణచివేస్తోందని విద్యార్థులను రెచ్చగొట్టి ఉగ్రవాదం వైపు మళ్లిస్తున్నారు. తీవ్రవాద భావాలకు లోనైన భారతీయ విద్యార్థులకు ఉగ్రవాద శిక్షణ ఇచ్చి తిరుగు పంపుతున్నారు. వారిని స్లీపర్ సెల్స్ గా ఉపయోగించుకుంటూ.. అవసరమైన సమయంలో దాడులకు ప్రేరేపిస్తున్నారని నిఘా వర్గాలు గుర్తించాయి.

# ఏమైందీ ఎలన్ మస్క్: ఇండియాకు టాటా బైబై గుడ్ బై చెప్పిన టెస్లా..!

**హైదరాబాద్ పెన్ పవర్:** వరల్డ్ రిచెస్ట్?మెన్, టెస్లా అధినేత ఎలన్ మస్క్ యూ టర్న్ తీసుకున్నాడు. ఇండియాలో టెస్లా కార్ల తయారీ విషయంలో ఆయన మనసు మార్చుకున్నారు. భారత్?లో టెస్లా కార్ల తయారీకి మస్క్ ఇంట్రెస్ట్ చూపించడం లేదు. ఈ విషయాన్ని కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి కుమారస్వామి స్వయంగా వెల్లడించారు. సోమవారం (జూన్ 2) కుమారస్వామి మీడియాతో మాట్లాడుతూ.. ఎలన్ మస్క్ నేతృత్వంలో టెస్లా కార్ల కంపెనీ ఇండియాలో కార్ల తయారీకి ఆసక్తి చూపించడం లేదని ఆయన తెలిపారు. కేవలం ఇండియాలో షోరూమ్‌లను తెరిచి దిగుమతి చేసుకున్న కార్లను విక్రయించాలని మాత్రమే టెస్లా కోరుకుంటోందని మంత్రి స్పష్టం చేశారు. టెస్లా దేశంలో వాహనాలను తయారు చేసే అవకాశం లేదని కుండబద్దలు కొట్టారు. భారతదేశం తన ఎలక్ట్రిక్ వెహికల్ �d తయారీ విధానం కింద త్వరలో దరఖాస్తులను ఆహ్వానిస్తుందని తెలిపారు. యూరప్‌కు చెందిన మెర్సిడెస్ బెంజ్, స్కోడా, వోక్స్‌వ్యాగన్, దక్షిణ కొరియాకు చెందిన హ్యుందాయ్, కియా కంపెనీలు ఇండియాలో ఎలక్ట్రిక్ కార్ల తయారీకీ ఆసక్తి చూపాయని చెప్పారు. ఇండియాలో ఎలక్ట్రిక్ ప్యాసింజర్ కార్ల తయారీని ప్రోత్సహించే పథకం కోసం అప్లికేషన్ విండో త్వరలో ప్రారంభమవుతుందని.. అనంతరం ప్రభుత్వం అధికారిక దరఖాస్తులను స్వీకరిస్తుందని తెలిపారు.కాగా, ప్రముఖ ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా గత కొన్ని సంవత్సరాలుగా భారత మార్కెట్లోకి ప్రవేశించాలని చూస్తోంది. కాకపోతే భారతదేశం యొక్క అధిక దిగుమతి సుంకాలు దేశంలో టెస్లా విస్తరణకు అడ్డంకిగా మారాయి. అయితే, పర్యావరణ పరిరక్షణలో భాగంగా దేశంలో ఎలక్ట్రిక్ కార్ల తయారీ కంపెనీలకు కేంద్రం ప్రభుత్వం భారీ రాయితీలు ప్రకటించింది. దీంతో టెస్లా ఇండియా మార్కెట్లోకి ఎంటర్ అవ్వాలకుంది. ఇందులో భాగంగా ఇండియాలో కార్ల మాన్యుఫ్యాక్చరింగ్ స్టార్ట్ చేసేందుకు కొంత స్థలాన్ని కూడా ఎంపిక చేసుకుంది.




చివర్లో ఏమైందో గానీ.. భారత్?లో టెస్లా కార్ల తయారీకి మస్క్ ఆసక్తి చూపించడం లేదు. దీంతో ఇండియాలో టెస్లా కార్ల తయారీకి బ్రేక్ పడింది. మస్క్ నిర్ణయం వెనక పలు కారణాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది మొదట్లో అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన ట్రంప్.. అమెరికా కంపెనీలను సొంతదేశంలోనే వ్యాపారం చేయాలని కోరాడు.

2025, ఫిబ్రవరిలోడొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ.. టెస్లా భారతదేశంలో ఫ్యాక్టరీని తెరవడానికి ఏవైనా ప్రణాళికలు ఉంటే అది చాలా అన్యాయం అని ఒపెన్?గా చెప్పేశారు. ఈ నేపథ్యంలోనే ట్రంప్?కు అత్యంత దగ్గరి వ్యక్తి అయిన మస్క్.. ఇండియాలో టెస్లా కార్ల తయారీ విషయంలో వెనకడుగు వేసినట్లు టాక్. భారత్?లో ఐఫోన్లు ఉత్పత్తి చేస్తోన్న ఆపిల్ కంపెనీకి కూడా ఇటీవల ట్రంప్ వార్నింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇండియాలో మాన్యుఫాక్చరింగ్ చేసి అమెరికాలో ఫోన్లు విక్రయిస్తే భారీగా సుంకాలు విధిస్తామని హెచ్చరించాడు.

# దేశంలో ఆదివాసీలపై కేంద్ర ప్రభుత్వ హత్యాకాండను తక్షణమే ఆపాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**కేంద్ర,ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కగారు పేరుతో ఆదివాసి, మావోయిస్టు పార్టీ నాయకులకులపై చేస్తున్న హత్య కాండలను వెంటనే నిలిపి వేయాలని సిపిఐ ఎంఎల్ కేంద్రకమిటి నాయకులు గుర్రం విజయ్ కుమార్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆరెల్లి కృష్ణ డిమాండ్ చేశారు. సిటిజన్ క్లబ్ ఆవరణలో బుర్ర ఆనంద్, మొగిలి ప్రతాపరెడ్డి మండల యుగంధర్ ల అధ్యక్షతన( ఆల్ ఇండియా కేత్ మజ్దూర్ కిసాన్ సభ) తెలంగాణ రైతు కూలీ సంఘం అనుబంధ,అఖిల భారత రైతు కూలి సంఘం, రైతు కూలీ సంఘం (ఆర్ సి ఎస్) సంఘాల సదస్సును నిర్వహించారు.ఈ సదస్సుకు ముఖ్య అతిధిలుగా హాజరైన వారు మాట్లాడుతూ,నాడు బ్రిటిష్ తెల్లదొరలు అటవీ ఖనిజ సంపద,వజ్రాలను, బంగారుగనులను సైతం బ్రిటిష్ వారు కొల్లగొడుతుంటే తిరుగబడ్డ చరిత్ర గిరిజనులకు ఉందంన్నారు.నాడు బ్రిటిష్ వారి దాస్టికాన్ని కొమురం భీం, బీర్సా ముండా, రాంజీ గోండు, అల్లూరి, ఆజాద్, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లు ఎదిరించారని అన్నారు.వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడుతూ,తుపాకి గుళ్ళకు గుండెలొడ్డి,ఉరిత్రాళ్లను గేలిచి ముద్దడిన చరిత్ర మనదని కొనియాడారు.మర తుపాకుల్ని మట్టి కరిపించి.ఆదివాసులను




గిరిజనులను చైతన్యపరుస్తూ, పోరుబాటల్లో ప్రజలు ఉవ్వెత్తున దుమీకేలా రక్తాన్ని మరిగించి పోరాడనిదే దాస్య సుంకలాలను ఛేదించలేమని ప్రజలంతా ఉద్యమించేలా ప్రేరేపించిన పోరాట పటిమ మనదని అన్నారు.దోపిడి, పీడనలను తుద ముట్టించనిదే బానిస సంకెళ్లు తెంచలేమని ఉక్కు పిడికిళ్ళు బిగించి అక్రమ నిర్బంధాలను,అక్రమ కేసులను,జైలు గోడలను చేదించి సాధించుకున్న ఫలితంగ తెల్లదొరల నుండి నల్ల దొరల చేతుల్లోకి అధికారం బదిలీ అయ్యిందే తప్ప ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉండన్నారు.తెల్ల దొరలు పోయి నల్ల దొరల స్వాతంత్రం సిద్ధించిందని ప్రతి ఒక్కరికి కష్టాలు తీరాయని, దోపిడీ పోయిందని, స్వేచ్ఛగా జీవించవచ్చని, ప్రజాస్వామ్యం పరిడవిల్లపోతుందని గొప్పలు పలికారు.అవన్నీ నీటి మీది మూటలుగానే మారాయని ఏద్దేవా చేశారు.బడా బూర్జువా,బడా భూస్వామ్య, బడా నిరంకుశ పాలకులు,కార్పొరేట్లకు ఈ దేశాన్ని కుళ్ళు గుత్తగా అమ్మడం మొదలుపెట్టారని,పీడితులను, తాడితులను నిరంతరం దోపిడీ చేస్తున్నారని విమర్శించారు.ఒక మనిషిని వేరొక మనిషి, ఒక తెగను మరొక తెగ,ఒక జాతిని వేరొక జాతి,ఒక సమూహం మరొక సమూహాన్ని తుదముట్టించే చర్యలకు తెగబడుతున్నారని,కులం, మతం వికృత రూపం దాల్చి, దేశంలోని కులాల మధ్య కుంపట్లను రగిలి, మత విద్వేషాలు రెచ్చగొడుతూ, ఫాసిజం రూపంలో విజృంభిస్తుందని విమర్శించారు.నేడు దేశంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారాన్ని అడ్డుపెట్టుకొని దేశాన్ని మొత్తం కుళ్ళు గుత్తగా దొంగిలిస్తున్నారన్నారు.స్వదేశీ పేరుతో విదేశీ సంస్థలతో చేతులు కలిపి దేశ సంపదను మొత్తం స్వాహా చేస్తున్నారని అన్నారు.నాడు బ్రిటిష్ వారు చేసిన దోపిడీ పద్ధతులను,

ఎత్తుగడలనే నేడు బిజెపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయన్నారు.విభజించు పాలించు ద్వందనీతిని అవలంబిస్తున్నాయని,దేశంలోని ఆదివాసీల పైన, గిరిజనుల పైన, ఇతర నిరుపేదల పైన ముఖ్యంగా మధ్యభారతంలోని ఆదివాసీల పైన మారణకాండను,మోడీ - షా ప్రభుత్వం కొనసాగిస్తున్నదన్నారు.ముఖ్యంగా ఆదివాసీలను అడవుల నుండి కాళీ చేయించేందుకు పూనుకుంటున్నాయని విమర్శించారు.అక్కడ జీవిస్తున్న ఆదివాసి, గిరిజన గ్రామాలను తగులబెడుతూ,వారందరినీ బేస్ క్యాంపులలో బందీలుగా నిర్బంధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సాల్వాజుడు ఆపరేషన్ కాగార్ పేరిట ఆదివాసి జాతి హననానికి బిజెపికి చెందిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకుంటున్నాయని విమర్శించారు.క్రూరమైన హత్యాకాండకు తెగబడుతున్నాయని అసహనం వ్యక్త పరిచారు.చత్తీస్గడ్ రాష్ట్రంలో ఆదివాసీలను ఎన్కౌంటర్ల పేరిట హత్య చేస్తసున్నారని,ఆదివాసి జాతిని స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం హతమారుస్తూ,ఎత్తుగడలనే నేడు బిజెపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయన్నారు.విభజించు పాలించు ద్వందనీతిని అవలంబిస్తున్నాయని,దేశంలోని ఆదివాసీల పైన, గిరిజనుల పైన, ఇతర నిరుపేదల పైన ముఖ్యంగా మధ్యభారతంలోని ఆదివాసీల పైన మారణకాండను,మోడీ - షా ప్రభుత్వం కొనసాగిస్తున్నదన్నారు.ముఖ్యంగా ఆదివాసీలను అడవుల నుండి కాళీ చేయించేందుకు పూనుకుంటున్నాయని విమర్శించారు.అక్కడ జీవిస్తున్న ఆదివాసి, గిరిజన గ్రామాలను తగులబెడుతూ,వారందరినీ బేస్ క్యాంపులలో బందీలుగా నిర్బంధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సాల్వాజుడు ఆపరేషన్ కాగార్ పేరిట ఆదివాసి జాతి హననానికి బిజెపికి చెందిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకుంటున్నాయని విమర్శించారు.క్రూరమైన హత్యాకాండకు తెగబడుతున్నాయని అసహనం వ్యక్త పరిచారు.చత్తీస్గడ్ రాష్ట్రంలో ఆదివాసీలను ఎన్కౌంటర్ల పేరిట హత్య చేస్తసున్నారని,ఆదివాసి జాతిని స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం హతమారుస్తూ,2025 మే 21వ తేదీన జరిగిన బూటకపు ఎన్కౌంటర్లో మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రెటరీ నంబాల కేశవరావు మరొక 26 మందినీ పట్టుకొని చిత్రహింసల గురిచేసి క్రూరమైన హత్యాకాండకు పాల్పడి,వారి శవాలను బంధుమిత్రులకు అప్పచెప్పకుండా చేసిన చరిత్ర బిజెపి పార్టీకి మిగులుతుందని విమర్శించారు.కనీస పాటి మానవత్వాన్ని పాటించకుండా,బూడిదను సైతం కుటుంబాలకు చెందకుండ చేసిన దారుణ సంఘటనలకు పాలకులు పాలుపడుతూ, నరమేధాన్ని బిజెపి ప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు. భారతదేశంలోని అన్ని రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు మేధావులు, ఉద్యమకారులు, ఆలోచనపరులు తీవ్రంగా ఈ సంఘటనలను ఖండిస్తూ, ముందుకు రావాలని కోరుతూ,దీనిని ఐక్యరాజ్యసమితి జ్యోఖ్యం చేసుకొని మానవ హక్కుల ఉల్లంఘన కింద పౌర హక్కుల ఖననం కింద ప్రత్యేక విచారణ చేపట్టి మోడీ-షా లను దోశులుగా విచారించి,శాంతిని నెలకొల్పే దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు.వేల సంవత్సరాలుగా అక్కడే పుట్టి అక్కడే జీవనం సాగిస్తున్న ఆదివాసీలను హత్య చేయడాన్ని సుప్రీంకోర్టు సుమోటో కేసుగా చేపట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను విచారించి ఈ మారణకాండను ఆపాలని డిమాండ్ చేశారు.ఆదివాసి ప్రజలు జల్, జంగిల్, జమీన్ కోసం ఉద్యమిస్తున్నారని,వారు ఈ దేశ సంపదను కాపాడుతున్నారని అన్నారు.బ్రిటిష్ కాలంలో బదలాయించిన అధికారాన్ని చేతబట్టిన బడా బూర్జువా, బడా భూస్వామ్య, బడా నిరంకుశ పాలకులు కార్పొరేట్లతో, మల్టీ నేషనల్ కంపెనీలతో, ఆధాని, అంబానీలతో చేతులు కలిపి ఈ మూలవాసులైన ఆదివాసీలను, గిరిజనులను నిరుపేదలను చంపుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.ఖనిజ సంపదలను దోచుకుంటున్నందుకు ప్రశ్నించే గొంతులను నొక్కడంతో పాటు,ఉక్కు పాదం మోపుతున్నదని అన్నారు.మేధావులను, ఉద్యమకారులను,ప్రగతిశీల శక్తులను కిరాయి గుండాల చేత చంపిస్తూ,మణిపూర్ అస్సాం, పంజాబ్ ,కాశ్మీర్ తదితర రాష్ట్రాలలో మతాలను రెచ్చగొట్టి అంతులేని హత్యాకాండ కు పూనుకుంటున్నదన్నారు.దేశాన్ని కొల్లగొడుతూ,అడవిని, అడవిలోని సహజ సంపదలను రక్షించుకునేందుకు సాగిస్తున్న ఆదివాసీలకు,ఉద్యమాలకు ప్రతి ఒక్క పౌరుడు బాసటగా నిలబడాల్సిన తరునం ఆసన్నం అయిందన్నారు. మధ్య భారతంలోని ఖనిజాలను మైనింగ్ పేరుతో, ఓపెన్ కాస్ట్ పేరుతో , విమానాశ్రమాల పేరుతో, పర్యాటక కేంద్రాల పేరుతో, ఆదివాసీ సమూహాలను అడవుల నుండి, గూడాల నుండి గెంటివేసే విధానాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నాయని.బడా కార్పొరేట్ సంస్థల నుండి అడవులలోని అపారమైన సహజ సంపదలను,ఖనిజ నిక్షేపాలను, వనరులను ఈ దేశ ప్రజలే అనుభవించే హక్కు ఉన్నప్పటికీ,పోరాడుతున్న అడవి బిడ్డలపై ఉక్కు పాదం మోపుతున్నాయాన్నారు.ఆదివాసీల పోరాటాల మూలంగా షెడ్యూల్ 5 షెడ్యూల్ 6 లో వారి రక్షణ కోసం ఎన్నో చట్టాలను అవకాశాలను కల్పించిన రాజ్యాంగం హక్కులను కూడా కాలరాస్తుండన్నారు. ఆదివాసీల హక్కులకు విఘాతం కలిగించేలా నిర్ణయాలు తీసుకుంటున్నాయి.1/70 చట్టం, పేసా, అటవీ హక్కుల చట్టం 2006, ఆదివాసుల గూడాలలో ఆదివాసులదే అధికారం అమలుకై రెండు వందల సంవత్సరాల పైగా ఆదివాసులు ఉద్యమిస్తున్నారని, ఆదివాసులు జీవిస్తున్న అటవీ ప్రాంతాలలో చట్టాలకు పూర్తి విరుద్ధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్బంధాన్ని అమలు చేస్తున్నాయన్నారు.

# ఆస్ట్రేలియా లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**హైదరాబాద్ పెన్ పవర్:**మెల్‌బోర్న్‌లో బీఆర్ఎస్ ఆస్ట్రేలియా అధ్యక్షుడు కాసర్ల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ మాజీ మంత్రి, ఎమ్మెల్యే బీఆర్ఎస్ సీనియర్ నేత తలసాని శ్రీనివాస యాదవ్ గారు హాజరై వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన కెసిఆర్ పాలన గురించి సుదీర్ఘంగా వివరించారు. “నాడు తెలంగాణలో జరిపిన అభివృద్ధి, రైతులకు మద్దతుగా అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి. కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అభివృద్ధి నిరోధక చర్యలు, ప్రజలను నిరాశకు గురిచేస్తున్న పాలన కొనసాగుతోంది. రైతులు, యువత, ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రజలు ఇప్పుడు కెసిఆర్ పాలన నాటి రోజులను గుర్తు చేసుకుంటున్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ తిరుగులేని విజయం సాధించనుంది” అని ఆశాభావంగా పేర్కొన్నారు.

బీఆర్ఎస్ ఆస్ట్రేలియా అధ్యక్షుడు కాసర్ల నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ, “తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో కెసిఆర్ గారి పాత్ర అపారమైంది. ఆ తరువాత రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ దేశంలోనే ఒక నమూనా రాష్ట్రంగా తీర్చిదిద్దారు. కానీ ప్రస్తుతం రాష్ట్రం తిరోగమన దిశలో పోతోంది. ప్రజలు దీనిని గమనిస్తున్నారు” అని పేర్కొన్నారు.

యువ నాయకుడు సాయి కిరణ్ యాదవ్ మాట్లాడుతూ, “దేశంలో రెండే రెండు ప్రాంతీయ పార్టీలు 25 ఏళ్లకు పైగా బలంగా కొనసాగాయి. ఆలోచన, సిద్ధాంతాలతో ఏర్పడిన బీఆర్ఎస్ పార్టీ కూడా ఈ జాబితాలో స్థానం సంపాదించుకుంది. %చీ=×% లు రాష్ట్రానికి సహకరించాల్సిన సమయం ఇది. వచ్చే ఎన్నికల్లో ప్రతి %చీ=×% లు స్వదేశానికి వచ్చి బీఆర్ఎస్ విజయంలో భాగస్వాములు కావాలి” అని పిలుపునిచ్చారు.

కార్యక్రమానికి ముందు మెల్‌బోర్న్ విమానాశ్రయంలో తలసాని శ్రీనివాస యాదవ్ గారికి ఘన స్వాగతం పలికారు. బీఆర్ఎస్ యూత్ వింగ్ నాయకుడు వినయ్ సన్నీ ఆధ్వర్యంలో జరిగిన ఈ స్వాగత కార్యక్రమం ఎంతో ఉత్సాహభరితంగా జరిగింది.

ఈ వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు ఉదయ్ సింహా రెడ్డి, సతీష్ పులిపాక, కత్తుల వినోద్, హర్ష, సాయికృష్ణ కల్వకుంట్ల, అశోక్ ఈగ, అలాగే స్థానిక సంఘాల నాయకులు, తెలుగు %చీ=×ం% భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మరోసారి తడబడిన మంత్రి సురేఖ

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా చేసిన ప్రసంగంలో మంత్రి కొండా సురేఖ తడబడ్డారు. గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు అంటూ ప్రసంగం ముగించారు. ప్రసంగంలోనూ తప్పులు చదివారు. ఇటీవల ప్రపంచ సుందరిమణుల కార్యక్రమంలో కూడా మంత్రి సురేఖ మాట్లాడుతూ తడబడిన విషమయం తెలిసిందే. మంత్రి కొండా సురేఖ ప్రసంగం తరుచూ చర్చనీయాంశమవుతోంది. తాజాగా మంత్రి కొండా సురేఖ ప్రసంగాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి...

## క్రిమినల్స్ కు కులాన్ని, మతాన్ని అంటగట్టడం సరికాదు

**హైదరాబాద్ పెన్ పవర్:**తెనాలిలో యువకులను పోలీసులు నడిరోడ్డుపై కొట్టిన ఘటనపై హోంమంత్రి అనిత స్పందించారు. 'పోలీసులు రౌడీషీటర్లను, గంజాయి బ్యాచ్‌ని కొట్టారు. అలాంటి వాళ్లను న్యాయస్థానాల కంటే ముందే పోలీసులు శిక్ష వేశారు. పోలీసులు యాక్షన్ తీసుకోలేదని అంటారు. తీసుకుంటే విమర్శిస్తారు. దీనికి కులాన్ని, మతాన్ని అంటగట్టడం సరికాదు. డాక్టర్ సుధాకర్‌ను రోడ్డుపై అడ్డుకున్నప్పుడు జగన్ ఎందుకు స్పందించలేదు.' అని హోంమంత్రి అనిత అన్నారు.

## తెలంగాణ భవన్ లో ఘనం రాష్ట్ర అవతరణ దినోత్సవాలు

**హైదరాబాద్ పెన్ పవర్:**
హైదరాబాద్ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యాలయం తెలంగాణ భవన్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హరీశ్ రావుతో కలిసి మండలిలో విపక్ష నేత ఎమ్మెల్సీ మధుసూదనాచారి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు పార్టీ కార్యలయ ఆవరణలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, సునితా లక్ష్మారెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, మల్లారెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ వాణీ దేవి, మాజీ ఎంపీ వినోద్ కుమార్, పార్టీ నేతలు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, పొన్నాల లక్ష్మయ్య, ఎర్రోళ్ల శ్రీనివాస్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అవతరణ వేడుకలను అడ్డుకున్న మహిళలు

**హైదరాబాద్ పెన్ పవర్:**వెల్దుర్తి (మం) హస్తాల్పూర్ గ్రామంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను మహిళలు అడ్డుకున్నారు. గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ నీరు రాక గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామానికి నీరు సరఫరా చేశాక జెండా అవతరణ దినోత్సవ వేడుకలు జరపాలని మహిళలు నిరసన వ్యక్తం చేసారు

# కవిత బీజేపీ వదిలిన బాణం



**హైదరాబాద్ పెన్ పవర్:**
ఎమ్మెల్సీ కవితపై తెలంగాణ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్ గాంధీ భవన్ లో చిట్ చాట్ లో మధుయాష్కి గౌడ్ వ్యాఖ్యలు చేశారు. కవిత లేడీ మాఫియా డాన్ అని , కవిత బీజేపీ వదిలిన బాణం అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కవిత చేయని దందా , స్కాం లేదని విమర్శించారు.బతుకమ్మ పేరుతో కవిత బతుకనేర్చిందని... కేసుల నుండి బయట పడాలంటే కవితకి బీజేపీ సహకారం అవసరం ఉందన్నారు. తాగుడు వల్ల ఆడబిడ్డల పుస్తేలతాడులు తెగుతున్నాయని అన్నారు. కవిత అనేక స్కాములు చేసిందని.. జీఎస్టీ, దొంగ నోట్ల స్కాముల్లో కవిత భాగస్వామి ఉందన్నారు. జాగృతి సంస్థ అవినీతి సంస్థ అని ఆ సంస్థ పై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజీవ్ ప్రతాప్ కేంద్రమంత్రిగా స్కిల్ డెవలప్ చేస్తామని 800 కోట్లు దోచుకున్నారని విమర్శించారు. జాగృతి కోసం ఫీనిక్స్ లాంటి సంస్థల నుండి డబ్బులు వసూలు చేశారని తెలిపారు. కేసీఆర్ కవితకి పిత, తెలంగాణకి పిశాచి అని ఎద్దేవా చేశారు. జై తెలంగాణ అని పిడికిలి బిగించి దోచుకున్నది కేసీఆర్ ఫ్యామిలీ కదా అని ప్రశ్నించారు. కవిత ఏ వ్యాపారం చేసిందని కోట్ల రూపాయలు సంపాదించిందన్నారు. అవినీతి సొమ్మును జాగ్రత్తగా కాపాడుకోవడానికే కవిత జాగృతిని బలోపేతం చేస్తోందని మధుయాష్కీ గౌడ్ విమర్శించారు. నరేంద్ర మోదీ, అమిత్ షా ఆదేశాల మేరకే కవిత పనిచేస్తోందన్నారు. బీఆర్ఎస్ వీక్ అయితే బీజేపీ లబ్ధి పొందుతుందని... తెలంగాణ రాక ముందు వసూళ్ల కోసం వాడుకున్న సంస్థ జాగృతి అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ వచ్చాక రైతులకు సహాయం చేస్తామని అన్నారని... కవిత ఇప్పటిదాకా బీసీ, ఎస్సీలకు నయాపైసా సహాయం చేయలేదని... స్వార్ధ రాజకీయాల కోసమే బిసి నినాదం ఎత్తుకుందన్నారు. బీసీల కోసం మాట్లాడుతున్న కవిత జాగృతిని బీసీల చేతిలో పెట్టలేదని ప్రశ్నించారు.కేసీఆర్ జీవిత లక్ష్యం తెలంగాణ సాధన కాదని... తెలంగాణకి ముఖ్యమంత్రి కావడమే అని అన్నారు. తనని ముఖ్యమంత్రిని చేస్తే పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తానని సోనియాకి చెప్పాడని గుర్తు చేశారు. చెట్ల సంతోష్ ఇప్పుడు చెట్లను ఎందుకు నాటడం లేదని ప్రశ్నించారు. అమెరికా, దుబాయ్ లలో కేటీఆర్, కవితలకి పెట్టుబడులు ఉన్నాయన్నారు. ఇన్వెస్ట్మెంట్ చూసుకోవడానికే కేటీఆర్ విదేశాలకు వెళ్తున్నారని తెలిపారు. సోనియా గాంధీ గారు తెలంగాణ ఇవ్వకపోతే కేసీఆర్, కేటీఆర్ మొహంజాహీ మార్కెట్లో గులాబీ పూలు అమ్ముకునే వాళ్ళని అన్నారు. తెలంగాణ రాకపోతే కవిత ఏపీలో బ్యూటీ పార్లర్ పెట్టుకునేదని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు కేసీఆర్ జెండా కూడా ఎగరేయలేదని విమర్శించారు.లిక్కర్ స్కాంలో కేసీఆర్ కూడా భాగస్వామి అని... లిక్కర్ స్కాం చర్చలు జరిగింది ప్రగతి భవన్ లోనే అని మధుయాష్కీ గౌడ్ ఆరోపించారు

# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం!ఎంపీ వద్దిరాజు




**హైదరాబాద్ పెన్ పవర్:**
బీక్రీడలు ఆడడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, ఆరోగ్యం పెంపొందుతాయని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.ఎంపీ రవిచంద్ర తన తల్లిదండ్రులు స్వర్గీయ వద్దిరాజు నారాయణ-వెంకటనర్సమ్మల జ్ఞాపకార్థం ఖమ్మం వర్తక సంఘం ఆవరణలో ఏర్పాటు చేసిన నేషనల్ ఛాంపియన్ షిప్ -2025 కరాటే పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన తల్లిదండ్రుల చిత్రపటానికి పూలదండ వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,కరాటేను కూడా క్రీడలలో భాగంగానే చూడాల్సి ఉంటుందని,ఇందులో బాగా రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా ఎంతో మంది కీర్తి గడించిన వారున్నారన్నారు.చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని,శ్రద్ధ చూపాలని, ఇందులో కూడా చక్కని భవిష్యత్తు ఉందని విద్యార్థులకు ఉద్భోద చేశారు.ఖమ్మంకు చెందిన పోలీస్ అధికారి సాధుల సారంగపాణి కూతురు మేఘన షూటింగ్ లో విశేష ప్రతిభ కనబరుస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు పతకాలు సాధించారని ఎంపీ రవిచంద్ర వివరించారు.మేఘన, సానియా మీర్జా,నిఖత్ జరీనా వంటి ప్రముఖ క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకుని బాలికలు ఆయా క్రీడల్లో రాణించాలని ఎంపీ రవిచంద్ర సలహానిచ్చారు.కరాటే నేర్చుకోవడం చాలా మంచిదని స్వీయరక్షణకు ఇది దోహదపడుతుందని

చెప్పారు.కరాటేలో సుధీర్ఘ అనుభవం గడించిన, వివిధ పోటీలలో విశేష ప్రతిభ చూపి ఎన్నో మెడల్స్ సాధించిన జల్లెల శ్రీనివాసరావు సుమన్ షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే-డూ అకాడమీ ఇండియా పేరుతో,మా తల్లిదండ్రులు వద్దిరాజు నారాయణ-వెంకటనర్సమ్మల జ్ఞాపకార్థం ప్రతి ఏటా హైదరాబాద్, వరంగల్,ఖమ్మం నగరాలలో పోటీలు నిర్వహిస్తుండడం అభినందనీయమని ఎంపీ వద్దిరాజు చెప్పారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర బాలబాలికల కరాటే పోటీలను కొద్దిసేపు తిలకించి వారిని మరింత ఉత్సాహపరిచారు,ప్రోత్సహించారు,పోటీలలో ప్రతిభ చూపిన వారికి మెడల్స్, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో జడ్జి కే.మురళీమోహన్,సినీ హీరో రణధీర్,సినీ నిర్మాత తాజ్, ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిన్ని కృష్ణారావు, బీఆర్ఎస్ నాయకుడు తోట వీరభద్రం,పోలీస్ ఇన్స్పెక్టర్ స్వామి తదితర ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు.

# ఓడిపోయినా తెలంగాణను ప్రేమించడంలో ఎప్పుడూ ముందున్నాం



**హైదరాబాద్ పెన్ పవర్:** నాలుగు కోట్ల మంది కోసం మహాత్ముని స్ఫూర్తిగా తెలంగాణ కలగన్న కేసీఆర్.. ఒకే ఒక్కడిగా బయల్దేరారని, ఎన్నో అవమానాలను అధిగమించి తెలంగాణను సాధించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎంతో మంది ప్రాణత్యాగాలు చేస్తే.. దశాబ్దాలుగా కొట్లాడితే తెలంగాణ వచ్చిందని చెప్పారు. పోరాడి సాధించిన యోధుడు ముఖ్యమంత్రిగా ఉండటంతో అదే కసి.. స్ఫూర్తితో పనిచేశామన్నారు. 2023లో ఓడిపోయినా తెలంగాణను ప్రేమించడంలో ఎప్పుడూ ముందున్నామని చెప్పారు. మూడేండ్లలో కేసీఆర్ మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రి అవుతారని వెల్లడించారు. అమెరికాలోని డాలస్ నగరంలోని డాక్టర్ పెప్పర్ ఎరీనాలో రాష్ట్ర ఆవిర్భావ సంబురాలు, బీఆర్ఎస్ రజతోత్సవాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఎన్నారైలు పెద్దసంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సంర్భంగా మాట్లాడుతూ.. ‘ మిమ్మల్ని చూసి తెలంగాణ గడ్డ గర్విస్తున్నది. ఖండాలను దాటి తెలంగాణ నైపుణ్యాన్ని చాటిన మీ అందరికీ వందనం. తెలంగాణకు ప్రతీకగా నిలిచిన మీ అందరికీ అభివందనం. అమెరికాలోని తెలంగాణవాసులను చూసి తెలంగాణ తల్లి గర్విస్తున్నది. పుట్టిన గడ్డకు వేలాది మైళ్ల దూరంలో ఉన్నా బతుకమ్మను మరచిపోలేదు. బతుకును ఇచ్చిన తెలంగాణను మీరు మరచిపోలేదు. దశాబ్ద కాలంగా ఎలాంటి ఉత్సాహం కనిపించిందో ఇప్పుడూ అలాగే కనబడుతున్నది. నిన్నటి వరకు తెలుగు వారికి రెండు రాష్ట్రాలే ఉన్నాయి అనుకున్నా.. కానీ నాకు నిన్ననే అర్థం అయింది మనకి రెండు కాదు మూడు రాష్ట్రాలు ఉన్నాయని.. అది టెక్సాస్‌లో ఉందని.

అమెరికాలో ఉన్నట్లు ఎంతమాత్రం అనిపించడం లేదు. 2015లో పెట్టుబడుల కోసం అమెరికాలో తిరుగుతూ డాలస్‌కు వచ్చాం. పదేండ్ల తర్వాత ఇక్కడకు వచ్చి చూస్తే కేసీఆర్ దూతలుగా ఎన్నో చేసి చూపించారు. జీవితంలో ఎన్నో కలలు కంటారు. కొందరు వాటిని సాకారం చేసుకుంటారు. 2001లో నాలుగు కోట్ల మంది కోసం మహాత్ముని స్ఫూర్తిగా కేసీఆర్ తెలంగాణ కలగన్నారు. ఒకే ఒక్కడిగా బయల్దేరారు. ఉద్యమం నుంచి తప్పుకుంటే రాళ్లతో కొట్టండన్నారు. శూన్యం నుంచి బయల్దేరి అందరినీ ఏకం చేసి తెలంగాణను సాధించారు. విదేశీ గడ్డపైనా జై తెలంగాణ అని నినదించారు. ఎన్నో అవమానాలను అధిగమించి తెంగాణను సాధించారు. మేం బాధ్యతగా భావించడంతోనే అనితర సాధ్యమైన విజయాలు చేకూరాయి. స్వరాష్ట్రాన్ని నంబర్‌వన్‌గా నిలుపుకోవడంలో ఏ అవకాశాన్ని వదులుకోలేదు. 2023లో ఓడిపోయినా తెలంగాణను ప్రేమించడంలో ఎప్పుడూ ముందున్నాం. మళ్లీ మూడేండ్లలో తిరిగి బిడ్డ తెలంగాణ తల్లి వద్దకు చేరుతుంది. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారు. ఎంతో మంది ప్రాణత్యాగాలు చేస్తే.. దశాబ్దాలుగా కొట్లాడితే తెలంగాణ వచ్చింది. పోరాడి సాధించిన యోధుడు ముఖ్యమంత్రిగా ఉండటంతో అదే కసి.. స్ఫూర్తితో పనిచేశాం.

# రూ.లక్ష డిమాండ్...

**హైదరాబాద్ పెన్ పవర్:** కర్నూలు నాలుగో పట్టణ సీఐ మధుసూదన్ గౌడు, హెడ్ కానిస్టేబుల్ రవి రూ.80వేలు లంచం తీసుకుంటుండగా.. ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ సోమన్న ఆధ్వర్యంలో సిబ్బంది దాడులు చేయగా సీఐ మధు సూదన్‌గౌడు తాను నేరుగా కాకుండా హెడ్ కానిస్టేబుల్ రవికుమార్ ద్వారా బాధితుల నుంచి లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. కొత్తబస్టాండు ఎదురుగా ఉన్న నిర్మల హోటల్‌లో హెడ్‌కానిస్టేబుల్‌ను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఏసీబీ డీఎస్పీ సోమన్న తెలిపిన వివరాలు.. బాధితులు బెస్త రఘు, బెస్త రవి నుంచి హెడ్ కానిస్టేబుల్ రవికుమార్ రూ.80వేలు లంచంను నేరుగా తీసుకున్నాడు. తాను సీఐ మధుసూదన్‌గౌడు సూచనల మేరకే తీసుకున్నానని చెప్పడంతో ఏసీబీ అధికారులు సీఐని కూడా అదుపులోకి తీసుకున్నారు..

మైదా పిండితో మొదలైన వైరం..

స్థానిక బీ.క్యాంపు చెందిన బెస్త రఘు, బెస్త రవి గుత్తి పెట్రోల్ బంకు సమీపంలో ఓ బేకరి నిర్వహిస్తున్నారు. వీరికి చలపతి అనే వ్యాపారి మైదాపిండి సరఫరా చేస్తుంటాడు. 2023లో మైదాపిండి సరియ్నైన క్వాలిటీ లేకపోవడంతో వీరి మధ్య వైరం నెలకొంది. ఆ ఏడాదే చలపతి, మరో ఇద్దరు మిత్రులు నాగేంద్రబాబు, శ్రీనివాసులుతో కలిసి బెస్త రఘుపై దాడిచేశారు. బెస్త రఘు వీరి ముగ్గురుపైన నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితులకు బెయిల్ ఇచ్చి పంపించేశారు. ఆ కేసు కోర్టులో ఉండగానే మైదాపిండి వ్యాపారి చలపతి న్యాయవాది కృష్ణారెడ్డి ద్వారా బెస్త రఘుపై కేసు నమోదుచేయాలని కోర్టును ఆశ్రయించాడు. కోర్టు సూచనల మేరకు 2024 జూన్ 3న బెస్త రఘుపై అప్పటి సీఐ శంకరయ్య కేసు నమోద చేశారు. తనపై దాడిచేశాడని చలపతి ఫిర్యాదులో పేర్కొన్నాడు. కేసును విచారించిన సీఐ అందులో వాస్తవాలు లేవని గుర్తించి కేసును పెండింగ్‌లో ఉంచారు..

ఎంత బతిమాలినా...

ఈ కేసులో తమ తప్పేమీ లేదని, తాము చిరు వ్యాపారులమని, తమ పాపకు కూడా అనారోగ్యంగా ఉందని బాధితులు బతిమాలారు. అయినా కూడా సీఐ వినలేదు. కేసును తప్పుడు కేసు అని కోర్టుకు రెఫర్ చేయాలంటే.. మీపై కేసు లేకుండా చేయాలంటే రూ.లక్ష డిమాండ్ చేశాడని బాధితులు ఆరోపించారు. ఇందుకు హెడ్ కానిస్టేబుల్ రవికుమార్ మధ్యవర్తిత్వం వహించాడు. రూ.90వేలకు బాధితులకు, సీఐకి మధ్య బేరం కుదుర్చారు. బాధితులు వారం రోజుల క్రితమే రూ.10వేలు హెడ్ కానిస్టేబుల్ రవికుమార్‌కు ఇచ్చాడు. మిగతా రూ.80వేలు ఇచ్చేందుకు వారం రోజులు గడువు కోరారు. ఈ 80వేలు ఇచ్చుకోలేని స్థితిలో ఉన్న బాధితులు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఆదివారం సీఐకి ఫోన్‌చేశారు. హెడ్‌కానిస్టేబుల్ రవికుమార్‌కు ఇవ్వాలని సూచించడంతో కొత్తబస్టాండు వద్ద నిర్మల హోటల్‌లో హెడ్‌కానిస్టేబుల్ రవికుమార్ రాగానే ఆయనకు రూ.80వేలు అప్పగించారు. అతడు ఆడబ్బులు తీసుకుని హోటల్‌లో ఉన్న క్యాష్ కౌంటర్‌లో పెట్టాడు. అప్పటికే మాటు వేసిన ఏసీబీ అధికారులు రవికుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. తాను సీఐ సూచనల మేరకు తీసుకున్నానని ఏసీబీ అధికారుల ముందు వాపోయాడు. సీఐ ప్రధాన నిందితుడు అని తెలుసుకున్న ఏసీబీ అధికారులు ప్రత్యేక టీం ఏల్కూరు బంగ్లా ఉన్న సీఐ ఇంటి వద్ద కాపలా కాశారు. నిర్మల హోటల్‌లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ రవికుమార్ రెడ్ హ్యాండెడ్‌గా దొరకగానే అక్కడ సీఐని అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి ఆయనను స్టేషన్‌కు తీసుకువచ్చి కూర్చోబెట్టారు. రాత్రి పొద్దుపోయేదాకా స్టేషన్‌లోకి ఎవరినీ రానీయకుండా సీఐని విచారించారు. కర్నూలు ఇన్‌చార్జి డీఎస్పీ శ్రీనివాసాచారిని స్టేషన్‌కు పిలిపించి ఆయన సమక్షంలో కేసు వివరాలపై విచారణ చేపట్టారు..

పుష్ప సినిమాలో మాదిరిగా ఒక్కటి తక్కువైందనే డైలాగ్‌ను గుర్తుపెట్టుకున్న హెడ్‌కానిస్టేబుల్ రవికుమార్ దానిని అక్షరాలా పాటించాడు. బాధితులు మొదట రూ.10వేలు ఇచ్చిన సమయంలో ఇంటికి వెళ్లి లెక్కపెట్టుకుని రూ.100 తక్కువైందని మరీ ఫోన్ చేశాడని బాధితులు ఆరోపించారు. ‘తిరిగి ఆ నోటు ఇచ్చే సమయంలో కూడా రూ.100 తక్కువైనా కూడా మా సీఐ ఊరుకోడబ్బా..’ అంటూ చెప్పాడని బాధితులు ఆరోపించారు..

## పోలీస్ అధికారులు, సిబ్బందికి,ప్రజలకు, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.



**హైదరాబాద్ పెన్ పవర్:** రామగుండం పోలీస్ కమిషనర్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా, రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జోన్ ల ప్రజలకు మరియు కార్యాలయ అధికారులకు, సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత భారతదేశంలో ఉన్న మిగతా రాష్ట్రాల కంటే తక్కువ సమయంలో అభివృద్ధి పథంలో నడుస్తోంది. సమాజంలో శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందుతుందని తెలంగాణ అభివృద్ధిలో పోలీస్ శాఖ అన్ని స్థాయిలలో భాగస్వామ్యం అవుతూ శాంతిభద్రతల పరిరక్షణలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని, తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రతి ఒక్క విషయంలో తెలంగాణ ముందంజలో ఉంది. ఇదే విధంగా భవిష్యత్తులో కష్టపడి పని చేసి ప్రజల సంక్షేమం పై దృష్టి పెట్టి పోలీస్ శాఖ తరపున సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రజలకు మరింత అందుబాటులో ఉంటూ సేవలు అందించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మహిళ భద్రత అనేది తెలంగాణ రాష్ట్రంలో మొదటి ప్రాధాన్యతలో ఉంది దానిలో భాగంగా షీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. పోలీసులు నిరంతరం శాంతిభద్రతలు కాపాడటంలో ఎంతో శ్రమించి ప్రజల రక్షణ కోసం శ్రమించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ ఎలాంటి లా అండ్ ఆర్డర్ సమస్యలు లేకుండా తెలంగాణ పోలీసులు దేశంలోనే అత్యున్నత ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్న పోలీస్ వ్యవస్థగా పేరు పొందినది అని తెలిపారు. మనం అమలు చేస్తున్న పద్ధతులను దేశంలోని ఇతర రాష్ట్రాల పోలీసులు వచ్చి పరిశీలించి వివరాలు తెలుసుకొని వెళ్లడం జరుగుతుంది. భరోసా సెంటర్ లు ఏర్పాటు చేసి బాధితులకి భరోసా, అండగా పోలీసులు ఉన్నారని నమ్మకం కల్పించడం, కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుంది. తెలంగాణ ఏర్పడిన నుండి తెలంగాణ ప్రాంతంలో అసాంఘిక మావోయిస్టు మరియు టెర్రరిస్టు కదలికలు చర్యలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజల జీవన సాగించడం జరుగుతుంది.